RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | బుధవారం, ఆగస్టు 5, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 95 | పేజీలు: 8 | వెల : రూ.1



తిరుమల శ్రీవారి

## భక్తులకు అలర్ట్...

బ్రహ్మోత్సవాల్లో

ఈ సేవలు రద్దు

## ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ ఇవ్వొద్దు.. కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



- 'నో ఇన్సూరెన్స్, నో ఫ్యూయల్' విధానంపై కేంద్రానికి సుప్రీం సూచన
- పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ప్రభుత్వానికి ఆదేశం
- దేశంలో సగానికి పైగా వాహనాలకు బీమా లేకపోవడంపై ఆందోళన
- జాతీయ రహదారులపై ముందుగా అమలు చేయాలని సలహా

## హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు.. తెలంగాణకు ఎల్లో అలర్ట్



- వారం రోజుల క్రితం 34 శాతంగా ఉన్న లోటు
- నగరంలో కొన్ని ప్రాంతాల్లో అధిక లోటు, మరికొన్నిచోట్ల అదనపు వర్షపాతం
- తెలంగాణ వ్యాప్తంగా ఆగస్టు 10 వరకు ఎల్లో అలర్ట్ జారీ

## నామినేషన్ పత్రాలను రేవంత్ రెడ్డి సొంతంగా నింపగలరా?: ధర్మపురి అరవింద్

- ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి రేంత్ రెడ్డి దారుణ వ్యాఖ్యలు చేశారన్న అరవింద్
- విద్య పట్ల కనీస చిత్తశుద్ధిలేని వ్యక్తి అంటూ విమర్శలు
- రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైందని వ్యాఖ్య





# ఆలస్యం చేస్తే చాలా కష్టం

**జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్.. పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!**

- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు

(మిగతా 2వ పేజీలో)

# వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం
- రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్ల సంక్షేమం, రూ.30,607 ఉద్యోగాలు అందించామని వెల్లడి
- అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేసిన చంద్రబాబు
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ట్రిపుల్ ఇంజన్ గ్రోత్ వ్యూహంతో సమగ్రాభివృద్ధి
- సంక్షేమం ఆగదు, అభివృద్ధి ఆగదన్న చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది "పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, ని

(మిగతా 2వ పేజీలో)



## రాజకీయాల్లోకి రావడం లేదు.. పవన్ భూములు ఆక్రమించలేదు: ఏవీ రంగనాథ్

**జనసేనలో చేరుతున్నానన్న ప్రచారం అవాస్తవం.. కోడికుంట చెరువు భూమిపై వివరణ**

హైదరాబాద్, ఆగస్టు 4 (వాయిస్ టుడే): తాను రాజకీయాల్లోకి వస్తున్నానంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఖండించారు. జనసేన పార్టీలో చేరుతున్నానన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేస్తూ, తన ఉద్యోగాన్ని ప్రశాంతంగా చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. "మెగాస్టార్ చిరంజీవి కుటుంబంతో గత 20 ఏళ్లుగా మంచి పరిచయం ఉంది. పవన్ కల్యాణ్‌తో కూడా సాన్నిహిత్యం ఉంది. అంతమాత్రానికే నేను ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరతానని, ఎమ్మెల్యే లేదా ఎంపీగా పోటీ చేస్తానని ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ జనసేన ఇన్‌చార్జ్‌గా కూడా నన్నే నియమిస్తారని వస్తున్న వార్తలు పూర్తిగా

(మిగతా 2వ పేజీలో)

# మండలి ఎన్నికల సంగ్రామం షురూ..


**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీల ఫోకస్‌లి**

**అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు.. బీఆర్ఎస్, బీజేపీ కూడా వ్యూహాల పదునులి**

హైదరాబాద్, ఆగస్టు 4 (వాయిస్ టుడే): తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయ వేడి క్రమంగా పెరుగుతోంది. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే వ్యూహరచన ప్రారంభించాయి. ఢిల్లీ వేదికగా జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రతి ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు బలమైన అభ్యర్థులతో కూడిన ప్యానెల్‌ను సిద్ధం చేసి పార్టీ అధిష్ఠానానికి సమర్పించాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత, గెలుపు అవకాశాలకే ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లివరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న, లిలిమహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా సురభి వాణీదేవిలి కొనసాగుతున్నారు. వీరి పదవీకాలం లి2027 మార్చి 29లితో ముగియనుంది. దీంతో నిబంధనల ప్రకారం 2027 మార్చి నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

### ఓటర్ల నమోదు కీలకం

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా ఉంటుంది. ప్రతి ఎన్నికకు కొత్తగా అర్హులైన పట్టభద్రులు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.



పాత ఓటరు జాబితా ఆటోమేటిక్‌గా కొనసాగదు. నోటిఫికేషన్‌కు సుమారు నాలుగు నుంచి ఐదు నెలల ముందే ఓటర్ల నమోదు ప్రారంభమవుతుంది. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో, ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తే వారు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించే అవకాశం ఉంటుంది.

### పట్టభద్రుల తీర్పుపై పార్టీల దృష్టి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత రాజకీయ అభిప్రాయాలను ప్రతిబింబించే ఎన్నికలుగా భావిస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమ విధానాలపై పట్టభద్రుల స్పందన ఎలా ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నియోజకవర్గాల్లో

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ యువతకు ఉపాధి మార్గాలే లక్ష్యం

**రుద్రంగిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌కు శంకుస్థాపన**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 4 (వాయిస్ టుడే): తెలంగాణ యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందించి, దేశీయ, విదేశీ ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ూజం)ను ఏర్పాటు చేస్తోందని శక్తి (కార్మిక, ఉపాధి, శిక్షణ ం ఫ్యాక్టరీలు), గనులు, భూగర్భశాఖ మంత్రి లిడాక్టర్ జి. వివేక్ వెంకటస్వామిలి తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగిలో నూతన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. కృత్రిమ మేధస్సు , ఎలక్ట్రిక్ వాహనాలు, రోబోటిక్స్, డ్రోన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత

(మిగతా 2వ పేజీలో)

# జనన-మరణ నమోదు బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

## పేదలకు ఇబ్బందులు కలగకుండా అమలు చేయాలి: రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




న్యూఢిల్లీ, ఆగస్టు 4 (వాయిస్ టుడే):లి జనన ధృవీకరణ పత్రం ప్రతి పౌరుడికి లభించే తొలి చట్టబద్ధమైన గుర్తింపు పత్రం కాగా, మరణ ధృవీకరణ పత్రం ఆస్తి బదలాయింపు, పింఛన్లు, బీమా క్లెయిమ్‌లు, వారసత్వ హక్కులు వంటి అనేక చట్టపరమైన అంశాలకు అత్యంత కీలకమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. రాజ్యసభలో లిజననాలు, మరణాల నమోదు (సవరణ)--2026 బిల్లులిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, 2023 సవరణ ద్వారా డిజిటల్ నమోదు వ్యవస్థ, జాతీయ సమాచార భాండాగారం, జనన ధృవీకరణ పత్రాన్ని ప్రభుత్వ సేవలకు ప్రాథమిక గుర్తింపు పత్రంగా వినియోగించే విధానం అమల్లోకి వచ్చిందన్నారు. అయితే ప్రస్తుతం తీసుకొచ్చిన 2026 సవరణ బిల్లు కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టడం కాదని, ఆలస్యంగా జరిగే నమోదులపై నిబంధనలను మరింత కఠినతరం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఏడాది తర్వాత కానీ, రెండేళ్లలోపు జనన లేదా మరణ నమోదు చేయాలంటే జిల్లా కలెక్టర్, డివిజనల్ మేజిస్ట్రేట్ లేదా కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ అనుమతి తప్పనిసరి అవుతుందని, రెండేళ్లు దాటిన తర్వాత నమోదు చేయాలంటే ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ అనుమతి అవసరమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా ధృవీకరణ ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ఆలస్యంగా జరిగే నమోదుల వల్ల నకిలీ గుర్తింపు పత్రాలు, తప్పుడు రికార్డులు, అక్రమ ఆస్తి హక్కుల వాదనలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొంటూ, ధృవీకరణ విధానాన్ని బలోపేతం చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అయితే కఠినమైన నిబంధనలు నిజమైన పేద ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని సూచించారు. పేదరికం, అవగాహన లోపం, వలసలు, పరిపాలనా సమస్యలు, రవాణా సౌకర్యాల కొరత, ఇంటర్నెట్ అందుబాటు లేకపోవడం, నమోదు కేంద్రాలు దూరంగా ఉండటం వంటి కారణాలతో గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ జనన--మరణ నమోదు పూర్తిస్థాయిలో జరగడం లేదని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి సంచార నమోదు శిబిరాలు, గ్రామస్థాయి నమోదు కేంద్రాలు, ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగే ప్రతి జననం, మరణం స్వయంచాలకంగా పౌర నమోదు వ్యవస్థలో నమోదయ్యే విధానం తీసుకురావాలని కోరారు. ఆలస్యమైన నమోదు దరఖాస్తులకు నిర్దిష్ట కాలపరిమితి నిర్ణయించి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్థితిని పరిశీలించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో ప్రజలు నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ బిల్లు ధృవీకరణ విధానాన్ని బలోపేతం చేసే మంచి ప్రారంభమని పేర్కొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, భవిష్యత్తులో సార్వత్రిక నమోదు, డిజిటల్ అనుసంధానం, సమాచార గోప్యత, గ్రామీణ--గిరిజన ప్రాంతాల్లో వంద శాతం నమోదు సాధించే దిశగా మరిన్ని సంస్కరణలు అవసరమన్నారు. దేశంలో ఎక్కడ జన్మించినా ప్రతి శిశువుకు జనన ధృవీకరణ పత్రం, ప్రతి మరణానికి సకాలంలో మరణ ధృవీకరణ పత్రం జారీ చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేస్తూ, ఈ బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ప్రకటించారు.

# తెలంగాణ యువతకు ఉపాధి మార్గాలే లక్ష్యం

ప్రాధాన్యం పెరుగుతున్నందున రుద్రంగి ఏటీసీలో ఆధునిక వ్యవసాయ సాంకేతిక కోర్సును ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించాలని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీని ఆదేశించారు. ఇందుకోసం ICRISATతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఐటీఐలు, ఏటీసీల్లో చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.2,000 స్టైపెండ్ అందిస్తున్నామని, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ చదువు మానేయకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. శిక్షణతో ప్రభుత్వ బాధ్యత ముగియదని, ఉద్యోగం వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీఐలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించిన మంత్రి, ప్రస్తుతం వాటిని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసి పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

### జర్మనీ, జపాన్‌లో నెలకు రూ.2 లక్షలకు పైగా వేతనాలు

విదేశీ ఉద్యోగాల కల్పన కోసం లితెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్)లి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని మంత్రి తెలిపారు. జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో నర్సులు, ఎలక్ట్రీషియన్లు, కేర్‌గివర్లు, ఇతర నైపుణ్య వృత్తులకు భారీ డిమాండ్ ఉందన్నారు. రుద్రంగి ప్రాంతం నుంచి అర్హులైన 100 మంది యువతను ఎంపిక చేస్తే వారికి జర్మన్ భాష శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షకుడిని పంపుతుందని, శిక్షణ పూర్తయ్యాక విదేశీ ఉద్యోగాల కల్పన బాధ్యతను టామ్‌కామ్ తీసుకుంటుందని వెల్లడించారు. ప్రస్తుతం మందమర్రిలో 100 మంది యువతకు జర్మన్ భాష శిక్షణ కొనసాగుతోందని, భాషా ప్రావీణ్యం కలిగిన నైపుణ్యవంతులు జర్మనీ, జపాన్‌లలో నెలకు రూ.2 లక్షలకు పైగా వేతనాలు పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై కూడా మంత్రి స్పందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూపుదిద్దుకున్న ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును మార్చి కాళేశ్వరం ప్రాజెక్టుగా రూపొందించడం వల్ల నిర్మాణ వ్యయం, విద్యుత్ భారం భారీగా పెరిగిందని విమర్శించారు. గ్రావిటీ ఆధారిత సాగు అవకాశాలను వదిలిపెట్టి అధిక విద్యుత్ వినియోగం అవసరమైన పంపింగ్ వ్యవస్థను ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించారు.

### వేములవాడకు సమగ్ర అభివృద్ధి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే లిఆది శ్రీనివాస్‌లి అభివృద్ధి పట్ల అంకితభావంతో



పనిచేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. వేములవాడలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, విద్య, వైద్య సేవలు పేదలకు భారం కాకుండా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన నైపుణ్యాభివృద్ధి సమావేశంలో తెలంగాణ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నమూనాకు కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు తెలిపిందని, దేశవ్యాప్తంగా కొత్త నైపుణ్య కోర్సుల రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీలో తనకు బాధ్యతలు అప్పగించారని మంత్రి వెల్లడించారు. అలాగే పీఎం సేతు పథకం కింద తెలంగాణకు మూడు స్కిల్ క్లస్టర్లు లభించడం రాష్ట్రం నైపుణ్యాభివృద్ధిలో ముందంజలో ఉందనడానికి నిదర్శనమని, ఒక్కో క్లస్టర్‌కు సుమారు రూ.200 కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్... బ్రహ్మోత్సవాల్లో ఈ సేవలు రద్దు

**సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు**


**బ్రహ్మోత్సవాల వేళ అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసిన టీటీడీ**

**వృద్ధులు, దివ్యాంగులతో పాటు పలు ప్రత్యేక దర్శనాలు కూడా నిలిపివేత**

**భక్తులు మార్పులను గమనించి సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి**



కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు తిరుమలలో అన్ని రకాల ఆర్జిత సేవలతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. టీటీడీ ప్రకటన ప్రకారం, బ్రహ్మోత్సవాల సమయంలో అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ వంటి ఆర్జిత సేవలను పూర్తిగా నిలిపివేయనున్నారు. వీటితో పాటు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు, దాతలకు కల్పించే ప్రత్యేక ప్రవేశ దర్శనాలను కూడా రద్దు చేశారు. ఈ మార్పులను భక్తులందరూ గమనించి, టీటీడీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి అత్యధిక దర్శన సమయం కేటాయించేందుకు టీటీడీ ఈ చర్యలు చేపట్టింది. ఈ తొమ్మిది రోజుల పాటు స్వామివారి వాహన సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం అధికారిక ప్రకటన జారీ చేసింది.




# పురుషులను గౌరవించడం మన సంప్రదాయం టీజీఎస్ఆర్టీసీ బస్సులో బోర్డు!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సులో కొత్తగా కనిపించిన బోర్డు ప్రస్తుతం ప్రయాణికుల దృష్టిని ఆకర్షిస్తోంది. "పురుషులను గౌరవించడం మన సంప్రదాయం.. వారి కోసం కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం" అనే సందేశంతో కూడిన ఈ బోర్డు బస్సుల్లో దర్శనమివ్వగా, దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరగడంతో, పురుషుల కోసం కేటాయించిన సీట్లలో సైతం ఇతరులు కూర్చుంటున్నారని, దీనివల్ల టికెట్లు కొని ప్రయాణించే పురుషులు నిలబడే ప్రయాణించాల్సి వస్తోందనే చర్చ గత కొంతకాలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' అంటూ బోర్డులు ప్రత్యక్షమవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ బోర్డుల ఏర్పాటు అధికారికమా కాదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. మేడ్చల్, బాలానగర్ డిపోలకు చెందిన పలు బస్సుల్లో ఈ బోర్డులు కనిపించినట్లు సమాచారం.

# మండలి ఎన్నికల సంగ్రామం షురూ..

గ్రూప్స్ అభ్యర్థులు, ఉద్యోగార్థులు, యువత అధిక సంఖ్యలో ఓటర్లుగా ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలు వారి మద్దతు సాధించేందుకు ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న విద్యావంతులు, యువ నాయకులను బరిలోకి దింపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రభుత్వంపై అసంతృప్తిని ఓట్లుగా మలుచుకోవాలని బీఆర్ఎస్, బీజేపీ కూడా గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు ప్రక్రియ వేగం పుంజుకోవడంతో తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి.

# నామినేషన్ పత్రాలను రేవంత్ రెడ్డి సొంతంగా నింపగలరా?: ధర్మపురి అరవింద్ సవాల్

ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం చేసిన వ్యాఖ్యలు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల కనీస చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం ఏమాత్రం సరైనది కాదని విమర్శించారు. సీఎం వద్ద ఉన్న విద్యాశాఖ బాధ్యతలను వెంటనే మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను రేవంత్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన అరవింద్... ఎవరి సహకారం కూడా తీసుకోకుండా సీఎం నామినేషన్ పత్రాలనైనా సొంతంగా నింపగలరా? అని సవాల్ విసిరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారైందని... కనీసం బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, సరైన మరుగుదొడ్లు కూడా లేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ పాఠశాలనైనా సందర్శించారా? అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను బాగుచేయడం వదిలేసి, కొత్త నిర్మాణాల పేరుతో కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా విద్యా రంగానికి ప్రాధాన్యమిచ్చి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డిమాండ్ చేశారు.

# ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ ఇవ్వొద్దు.. కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

దేశంలో బీమా (ఇన్సూరెన్స్) లేకుండా తిరుగుతున్న వాహనాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేని వాహనాలకు పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన విక్రయాలను నిరాకరించే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు "నో ఇన్సూరెన్స్, నో ఫ్యూయల్" విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని ఆదేశించింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. దేశంలో సగానికి పైగా వాహనాలు మోటారు వాహనాల చట్టానికి విరుద్ధంగా, సరైన బీమా రక్షణ లేకుండానే రోడ్లపై నడుస్తున్నాయని, ఇది అత్యంత ఆందోళనకరమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సమస్యను అధిగమించేందుకు 'నో ఇన్సూరెన్స్, నో ఫ్యూయల్' విధానం ఒక ఉత్తమ మార్గమని అభిప్రాయపడింది. ఈ విధానం వల్ల రెండు రకాల ప్రయోజనాలు ఉంటాయని ధర్మాసనం పేర్కొంది. మొదటిది, ఇన్సూరెన్స్ లేని వాహనాలను సులభంగా గుర్తించవచ్చు. రెండోది, వాహన యజమానులకు వారి ఇన్సూరెన్స్ గడువు ముగిసిందనే విషయాన్ని గుర్తు చేసినట్లు అవుతుందని వివరించింది. ఈ నేపథ్యంలో, ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నిర్దేశించింది. ముఖ్యంగా జాతీయ రహదారులు, తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, టోల్ ప్లాజాల వద్ద ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సూచించింది.

# హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు.. తెలంగాణకు ఎల్లో అలర్ట్

గత వారం రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాలతో హైదరాబాద్ నగరానికి గణనీయమైన ఊరట లభించింది. వారం క్రితం 34 శాతంగా ఉన్న వర్షపాత లోటు ప్రస్తుతం 18 శాతానికి తగ్గింది. ప్రస్తుత రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణంగా 297.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 245 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షపాతం ఒకే రీతిలో లేదు. తిరుమలగిరిలో 45 శాతం, సైదాబాద్‌లో 35 శాతం, మారేడ్‌పల్లిలో 31 శాతం, అంబర్‌పేటలో 27 శాతం, నాంపల్లి, చార్మినార్‌లలో 26 శాతం చొప్పున అత్యధిక లోటు నమోదైంది. మరోవైపు, గోల్కొండలో సాధారణం కంటే 19 శాతం, బహదూర్‌పురాలో 5 శాతం అధిక వర్షపాతం నమోదైంది. షేక్‌పేట, అమీర్‌పేట, ముషీరాబాద్, ఆసిఫ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వర్షపాతం సాధారణ స్థాయికి చేరువలో ఉంది. ఇదిలా ఉండగా, రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆగస్టు 10 వరకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది.

# ఆలస్యం చేస్తే చాలా కష్టం

అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

# రాజకీయాల్లోకి రావడం లేదు.. పవన్ భూములు ఆక్రమించలేదు: ఏవీ రంగనాథ్

అవాస్తవం. రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనే నాకు లేదు" అని రంగనాథ్ తెలిపారు. గండిపేట సమీపంలోని జన్వాడలో కోడికుంట చెరువు వద్ద పవన్ కల్యాణ్‌కు చెందిన భూమిపై నెలకొన్న వివాదంపై కూడా ఆయన స్పందించారు. 2014లో పవన్ కల్యాణ్ నలుగురు రైతుల నుంచి సుమారు 10 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేశారని తెలిపారు. అనంతరం 2015-16లో చెరువుకు ప్రాథమిక నోటిఫికేషన్, 2023లో తుది నోటిఫికేషన్ జారీ అయ్యాయని వివరించారు. చెరువును పూడ్చివేయడం, భూమి సహజ స్వరూపాన్ని మార్చడం లేదా నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే నిర్మాణాలు ఎక్కడా జరగలేదని స్పష్టం చేశారు.

### ఎఫ్‌టీఎల్‌లో ఫెన్సింగ్ మాత్రమే ఉల్లంఘన

అయితే, చెరువు పూర్తి నీటిమట్టం (ఖీూ) పరిధిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం సాంకేతికంగా నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. నీటి ప్రవాహానికి ఆటంకం లేకపోయినా, నిబంధనల ప్రకారం ఆ ఫెన్సింగ్ తొలగించాలని సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇలాంటి పట్టా భూములు వేల సంఖ్యలో ఉన్నాయని, సోషల్ మీడియా ఒత్తిళ్లకు తలొగ్గకుండా అన్ని కేసుల్లో ఒకే విధమైన ప్రమాణాలతో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చెరువుల పరిధిలోని పట్టా భూములను చట్టబద్ధంగా కొనుగోలు చేయడం, విక్రయించడం సాధ్యమేనని వివరించారు.




# నాగారంలో వైభవంగా బంజారా తీజ్ ఉత్సవం

నాగారం, ఆగస్టు 4(వాయిస్ టుడే): నాగారంలో ఘనంగా బంజారా తీజ్ బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం -- తీజ్ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న బంజారా సోదరులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో బంజారా తీజ్ ఉత్సవం సంప్రదాయబద్ధంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా యూత్ అధ్యక్షుడు మేఘావత్ భద్రు నాయక్, బానోతు రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో బంజారా తీజ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. నాగారం నాలుగు దిక్కుల నుంచి బంజారా సోదరులు, సోదరీమణులు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సాయిబాబా టెంపుల్ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య, మాజీ కౌన్సిలర్ బీజా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యుడు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, నాగారం టీజీఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ కాలనీ యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రఘుప్రసాద్, ప్రధాన కార్యదర్శి కాందడి శ్రీనివాస్ రెడ్డి, ఉమాశంకర్ గౌడ్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీ కమిటీ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, విద్యావంతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంజారా జాతి సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే తీజ్ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

### తీజ్ పండుగ విశిష్టత

తీజ్ బంజారా జాతి అత్యంత పవిత్రమైన సాంప్రదాయ పండుగలలో ఒకటి. ముఖ్యంగా యువతులు, వివాహిత మహిళలు కుటుంబ సౌభాగ్యం, మంచి వర్షాలు, పంటల సమృద్ధి, కుటుంబ శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మొలకెత్తించిన గోధుమలను అలంకరించి పాటలు, నృత్యాలతో ఉత్సవాన్ని నిర్వహించడం తీజ్ పండుగ ప్రత్యేకత.

### బంజారా జాతి గురించి

భారతదేశంలో ప్రాచీన గిరిజన సమాజాలలో బంజారా (లంబాడి/సుగాలి) జాతి ఒకటి. వీరు తమ ప్రత్యేక భాష, రంగురంగుల సంప్రదాయ దుస్తులు, జానపద కళలు, నృత్యాలు, సంస్కృతి, ఆచారాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. తెలంగాణలో బంజారా సమాజం సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట స్థానం కలిగి ఉంది. ప్రతి సంవత్సరం తీజ్ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తూ తమ



సంప్రదాయాలను పరిరక్షి

**కామెంట్‌లు ఈ బ్లాగ్ నుండి ప్రసిద్ధ పోస్ట్‌లు**

**హర్యాలీ తీజ్‌కు అధికారిక గుర్తింపు కల్పించాలి**

**-- లంబాడీ ఆడబిడ్డలకు సంప్రదాయ అద్దాల డ్రెస్‌లు పంపిణీ చేయాలి**

ఆగస్టు 24ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని -- లంబాడీల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ మలోత్ మంజుల నాయక్ డిమాండ్ చేసారు. రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ వంటి పండుగల సందర్భంగా ప్రభుత్వం వివిధ వర్గాలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న తరహాలోనే, గిరిజన లంబాడీల అత్యంత పవిత్రమైన హర్యాలీ తీజ్ మహోత్సవం సందర్భంగా లంబాడీ ఆడపిల్లలకు సంప్రదాయ అద్దాల (మిర్రర్ వర్క్) వేషధారణను ఉచితంగా పంపిణీ చేయాలని లంబాడీల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ మలోత్ మంజుల నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో గిరిజన లంబాడీలు అధిక సంఖ్యలో నివసిస్తున్నందున, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే హర్యాలీ తీజ్ పండుగను అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రతి సంవత్సరం ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడంతో పాటు 2027 రాష్ట్ర అధికారిక సెలవుల క్యాలెండర్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

### హర్యాలీ తీజ్ పండుగ ప్రత్యేకత

హర్యాలీ తీజ్ గోర్ బంజారా (లంబాడీ) సమాజానికి అత్యంత పవిత్రమైన పండుగగా భావిస్తారు. శ్రావణమాసం శుక్లపక్షం మొదటి శుక్రవారం (చాందిని రాత్) రోజున గోధుమలను నానబెట్టి, మరుసటి రోజు వాటిని బుట్టల్లో నింపి "తీజ్ బోయేరో" కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తదుపరి రోజున "కడావ్ తీజ్" నిర్వహించి, మ్యారామ భవానీ మరియు సద్గురువు సేవాలాల్ మహారాజ్కు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పిస్తారు. తండా పెద్దల ఆధ్వర్యంలో భోగ్ కార్యక్రమం నిర్వహించడం ఈ పండుగలో విశిష్ట సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ మహోత్సవం మొత్తం తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చివరి రోజు తీజ్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా లంబాడీ అడపడుచుల్లో సాక్షాత్తు మ్యారామ భవానీని దర్శించుకున్నట్లుగా భావించి, అన్నదమ్ములు తమ అక్కాచెల్లెళ్ల కాళ్లు కడిగి ఆశీర్వాదాలు తీసుకోవడం ప్రత్యేక సంప్రదాయం. వివాహం కాని యువతులు ఈ పండుగను అత్యంత పవిత్రంగా ఆచరిస్తారు.

### ఈ ఏడాది తీజ్ నిర్వహణ

ఈ సంవత్సరం అమావాస్య ఆగస్టు 12న రావడంతో, ఆ తరువాత వచ్చే ఆగస్టు 15న "తీజ్ బోయేరో" కార్యక్రమాన్ని నిర్వహించాలని, కొన్ని ప్రాంతాల్లో నిర్వహించే "చుటో కడావ్" కార్యక్రమాన్ని ఆగస్టు 23న నిర్వహించాలని లంబాడీల ఐక్యవేదిక సూచించింది. అలాగే ఆగస్టు 24న హర్యాలీ తీజ్ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు ప్రకటించాలని, లంబాడీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మలోత్ మంజుల నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

### ప్రధాన డిమాండ్లు:

హర్యాలీ తీజ్‌ను అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తించాలి.

ఆగస్టు 24న ప్రభుత్వ సెలవు ప్రకటించాలి. 2027 రాష్ట్ర సెలవుల క్యాలెండర్‌లో హర్యాలీ తీజ్‌ను చేర్చాలి. లంబాడీ ఆడపిల్లలకు సంప్రదాయ అద్దాల డ్రెస్‌లు ఉచితంగా పంపిణీ చేయాలి. హర్యాలీ తీజ్‌కు అధికారిక గుర్తింపు ఇవ్వాలి.. లంబాడీ ఆడపిల్లలకు అద్దాల డ్రెస్‌లు పంపిణీ చేయాలి: మలోత్ మంజుల నాయక్

హర్యాలీ తీజ్‌కు అధికారిక గుర్తింపు కల్పించాలి -- లంబాడీ ఆడబిడ్డలకు సంప్రదాయ అద్దాల డ్రెస్‌లు పంపిణీ చేయాలి ఆగస్టు 24ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని -- లంబాడీల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ మలోత్ మంజుల నాయక్ డిమా రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ వంటి పండుగల సందర్భంగా ప్రభుత్వం వివిధ వర్గాలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న తరహాలోనే, గిరిజన లంబాడీల అత్యంత పవిత్రమైన హర్యాలీ తీజ్ మహోత్సవం సందర్భంగా లంబాడీ ఆడపిల్లలకు సంప్రదాయ అద్దాల (మిర్రర్ వర్క్) వేషధారణ ను ఉచితంగా పంపిణీ చేయాలని లంబాడీల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ మలోత్ మంజుల నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో గిరిజన లంబాడీలు అధిక సంఖ్యలో నివసిస్తున్నందున, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే హర్యాలీ తీజ్ పండుగను అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రతి సంవత్సర నిర్వహించాలని కోరారు.



## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 04(వాయిస్ టుడే ): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేసే నాయకులు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ జీడిమెట్ల డివిజన్ కు చెందిన నిరుపేద దరఖాస్తుదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ కు చెందిన నాయకులు నిరుపేద దరఖాస్తుదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. 132 - జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డకు చెందిన అన్నబోయిన శాంత భర్త లేట్ మల్లేష్ (రూ. 2,00,000/- లక్షలు). ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, రాకేష్ జాలిగం, చంద్ర శేఖర్ రెడ్డి, జయం చారి, డీజే రమేష్ పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మారిన అంబర్పేట్ ప్రధాన రహదారి

### మహంకాళి దేవాలయం బొడ్రాయి సమీపంలోని ప్రధాన రహదారి



హైదరాబాద్:ఆగస్టు 04;( వాయిస్ టూ డే): అంబర్పేట్ ప్రధాన రహదారి మహంకాళి దేవాలయం బొడ్రాయి సమీపంలోని అస్తవ్యస్తంగా మారిన ప్రధాన రహదారిని జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారు, ఆర్ అండ్ బి అధికారులు జిహెచ్ఎంసి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, ఇజు ప్రవీణ్ తదితర అధికారులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు పంజాల గిరిధర్ గౌడ్, రంగంపల్లి రాజు, దోమకొండ కిషోర్ పంజాల,మహేందర్ గౌడ్, దడిగ జగన్, శశి గౌడ్, గోపీనాథ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జై రామ్ నగర్‌లో పలు ప్రజా సేవా & అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన



కుత్బుల్లాపూర్ ఆగస్టు 04(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని జై రామ్ నగర్‌లో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (డీసీడీపీ ) అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండియా పోస్ట్ అందిస్తున్న పోస్టల్ సేవింగ్స్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, ఆధార్, పాస్‌పోర్ట్, ఇన్సూరెన్స్ సేవలతో పాటు, పోస్ట్ ఆఫీస్ ఖాతాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ఆర్థిక సేవలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా నూతనంగా మంజూరైన బోర్ పాయింట్ ఏర్పాటుకు సంబంధించి, సంబంధిత అధికారులు మరియు కాలనీ సభ్యులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, కాలనీ ప్రజల అవసరాలకు అనుగుణంగా బోర్ పాయింట్ ఏర్పాటు చేసే ప్రక్రియను పరిశీలించారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 04(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు షాపూర్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వినతిపత్రాలను ఆయనకు అందజేశారు. అలాగే పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందించి, కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.

ప్రజలు వివరించిన సమస్యలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. అత్యవసరమైన కొన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోగా, మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం నా బాధ్యత. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## హైదరాబాద్ టీ అడ్డా టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 04(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి 294వ డివిజన్‌లో విష్ణువర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ టీ అడ్డా టీ స్టాల్ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫోటో కాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి (బీకేఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏ. ఆర్. సాదు యాదవ్, శివారెడ్డి, సాయికుమార్, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీం బీకేఆర్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 04(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు త్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే శుభ కార్యక్రమాలు, బోనాల పండుగ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.



## శాకంబరి అమ్మవారిగా దర్శనమిచ్చిన ఎల్లమ్మ

హైదరాబాద్ : ఆగస్టు 04;( వాయిస్ టూ డే): అంబర్పేట్ సిపిఎల్ రోడ్ ఎల్లమ్మ గుడిలో ఈరోజు శాకంబరి అమ్మవారిగా దర్శనమిచ్చిన ఎల్లమ్మ తల్లి ప్రతి సంవత్సరం లాగే ఈ సారీ కూడా అమ్మవారికి ఆషాడంలో ప్రత్యేక పూజలతో పాటు బోనాల సమర్పణ మరియు భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంటి నుండి బోనాల అర్పించడం భక్తులకు అమ్మవారి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని భక్తుల విశ్వాసం. ఈ బోనాల కార్యక్రమంలో మహిళలు మరియు అక్కడున్న అమ్మవారికి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రజిత,శోభ, సూర్యకల మాధవి,లలిత,సుజాత, మంజ, పవిత్ర,సత్య మాలతీ,సుజాత రెడ్డి లక్ష్మి,విమల,రేణుక, బాలమణి,భూదేవి, సుగుణ,ప్రమీల, భాగ్యమ్మ , జైహింద్,రామ్మోహన్, నర్సత్తంరెడ్డి,రాంచందర్, కృష్ణరెడ్డి, సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 14వ శాఖ కోరాపేటలో ప్రారంభం

హైదరాబాద్: ఆగస్టు 4(వాయిస్ టుడే) అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తన 14వ శాఖను లక్ష్మీనగర్ కాలనీ, కోరాపేట ఎక్స్ రోడ్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద ఘనంగా ప్రారంభించింది. శాఖను తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరావేది లక్ష్మీనారాయణ ప్రారంభించగా, ఏటీఎం కేంద్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త సతీష్ గోయెల్ ప్రారంభించారు. బ్యాంక్ ఇతర కస్టమర్ సేవలను ఓం ప్రకాష్ అగర్వాల్, పురుషోత్తం గోయెల్, నరేష్ గోయెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ కెడియా మాట్లాడుతూ, కోరాపేటలో 14వ శాఖను ప్రారంభించడం సంతోషకరమని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో రెండు కొత్త శాఖలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. డిపాజిటర్లు, వాటాదారులు బ్యాంకుపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమగ్ర పరిశీలన అనంతరం రుణాలు, అడ్వాన్సులు మంజూరు చేసి ఆ నమ్మకాన్ని నిలబెడతామని హామీ ఇచ్చారు. బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.1,450 కోట్లకు చేరుకుందని, ఇందులో రూ.850 కోట్లు డిపాజిట్లు, రూ.600 కోట్లు అడ్వాన్సులు ఉన్నాయని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మొత్తం వ్యాపారాన్ని రూ.2,000 కోట్లకు చేర్చడమే లక్ష్యమని తెలిపారు. అలాగే షెడ్యూల్డ్ బ్యాంక్ హోదా పొందేందుకు అవసరమైన రూ.1,000 కోట్ల డిపాజిట్ల మైలురాయిని కూడా చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. బ్యాంక్ అందిస్తున్న ఆకర్షణీయ డిపాజిట్ వడ్డీ రేట్లు, పోటీ రుణ పథకాలను వినియోగించుకోవాలని వినియోగదారులకు పిలుపునిచ్చారు. బ్యాంక్ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన రూపేంద్ర మహేంద్ర (సీనియర్ హైకోర్టు న్యాయవాది), కెప్టెన్ అహ్మద్, మోహన్ రెడ్డి, ప్రయాగ్ అగర్వాల్, ఎం. శ్రీధర్, లక్ష్మీనారాయణలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఏ నవీన్ కుమార్ అగర్వాల్ (సీనియర్ వైస్ చైర్మన్), సురేష్ కుమార్ అగర్వాల్ (వైస్ చైర్మన్), నారాయణ్ దత్ (బీఓఎం చైర్మన్), డైరెక్టర్లు నర్సింగ్ దాస్, మోహన్ అగర్వాల్, మహేష్ కుమార్ అగర్వాల్, రాజేష్ కుమార్ అగర్వాల్, అంజు కెడియా, బజరంగ్ ప్రసాద్ గుప్తా, సీఏ పంకజ్ కుమార్ అగర్వాల్, రాజేందర్ ప్రసాద్ అగర్వాల్, బీఓఎం సభ్యులు దినేష్ చంద్ర శర్మ, సీఏ వినయ్ కుమార్ గోయెల్, మహావీర్ పిట్టితో పాటు జనరల్ మేనేజర్/సీఈఓ సి.వి. రావు, డీజీఎం ఆనంద్ అగర్వాల్, జి. ప్రసాద్, టి. శంకర్ చంద్ర రెడ్డి, గోపాల్ తివారీ, జ్యోతి రాథీ, కోరాపేట శాఖ మేనేజర్ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.





## బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మహిళా సిబ్బందినే నియమించాలి

### తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్

బషీర్‌బాగ్, ఆగస్టు 04 (వాయిస్ టుడే): జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని టీఆర్ఈఐఎస్ (TREIS) ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పురుష ప్రిన్సిపాల్, గెస్ట్ పురుష ఫ్యాకల్టీని వెంటనే తొలగించి వారి స్థానంలో మహిళా ప్రిన్సిపాల్, మహిళా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2016లో జారీ చేసిన జీవో నెం. 1274 ప్రకారం బాలికల విద్యాసంస్థల్లో మహిళా సిబ్బంది ఉండాల్సి ఉన్నప్పటికీ, కొడకండ్ల టీఆర్ఈఐఎస్ బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థలో 2022 నుంచి పురుష ప్రిన్సిపాల్‌తో పాటు పురుష గెస్ట్ ఫ్యాకల్టీ కొనసాగడం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. యుక్తవయసులో ఉన్న విద్యార్థినులు ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలను మహిళా సిబ్బందితోనే సులభంగా పంచుకోగలరని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంపై విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి, టీఆర్ఈఐఎస్ కార్యదర్శి, జనగామ జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని వెంటనే పురుష గెస్ట్ ఫ్యాకల్టీని తొలగించి, పురుష ప్రిన్సిపాల్‌ను బదిలీ చేసి మహిళా ప్రిన్సిపాల్‌తో పాటు మహిళా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ నిరసన

### 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది: మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 4(వాయిస్ టుడే): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) పిలుపు మేరకు మంగళవారం కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని భరత్‌నగర్ మార్కెట్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల వరకు పేరుకుపోయాయని, బకాయిలు చెల్లించకపోవడంతో పలువురు విద్యార్థులు తమ విద్య పూర్తి చేసినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 1,800 విద్యాసంస్థలను బీజేవైఎం నాయకులు సందర్శించి, ఫీజు బకాయిలపై విద్యార్థుల సంతకాలతో వినతిపత్రాలు సేకరిస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసనగా భరత్‌నగర్ మార్కెట్‌లో వినూత్నంగా దోశెలు విక్రయించి, వచ్చిన డబ్బును విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం అందజేస్తామని ప్రతీకాత్మకంగా ప్రకటించారు. విద్యార్థుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాధవరం కాంతారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ మహేందర్, తిరుపతి, శ్రీకరరావు, విజయ్ భవాని, యాదగిరి, సతీష్, యువ మోర్చా నాయకులు శ్రీనివాస్ చారి, సాయి, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అల్లాపూర్‌లో అధ్వానంగా మారిన రోడ్లపై బండి రమేష్ ఆగ్రహం

### ఈ -బ్లాక్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశం

కూకట్ పల్లి : ఆగస్టు 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్‌నగర్ ప్రాంతంలో మంగళవారం పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్వానంగా మారిన రోడ్ల పరిస్థితిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులను నిలదీశారు. నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా గుర్తించిన సమస్యలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని బండి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ -బ్లాక్ రోడ్డు నిర్మాణంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు.

అనంతరం కూకట్‌పల్లి జోన్ జీహెచ్ఎంసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, రోడ్డు పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో ఈ - బ్లాక్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మంజీరా పైప్‌లైన్ పనులను సాకుగా చూపుతూ రోడ్డు పనులను నిలిపివేయడం సమంజసం కాదని, అవసరమైతే వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పర్యటన సందర్భంగా స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకురాగా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ వాజీద్ పాషా, అబ్దుల్లా, లక్ష్మణ్ గౌడ్, సాయి తులసి, రేష్మ, లక్ష్మి, రాము, రాంబాబు, శంకర్, నరసింహ, నరసింహ యాదవ్, వేణు, సతీష్‌తో పాటు స్థానిక కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు(వాయిస్ టుడే): రానున్న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.



## పటాన్చెరువు పట్టణ పరిధిలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు(వాయిస్ టుడే): పలుకుమీది పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం వెంకటేశ్వర కాలనీ నివాసి సంతోష్ నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొని మిత్రులు, స్థానికులతో కలిసి ఆత్మీయంగా భోజనం చేస్తూ కాసేపు ముచ్చటించారు. అదేవిధంగా పటాన్చెరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో బండ్లగూడ నివాసి మల్లేష్ మనవరాలు, రవి కుమార్తె ఫంక్షన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు, మిత్రులు, స్థానిక పెద్దలు, అభిమానులతో ఆప్యాయంగా కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## చిట్కుల్‌లో ఆధ్యాత్మిక శోభ

### కన్నులపండుగగా ప్రారంభమైన దుర్గమ్మ జాతర, ఆషాఢ బోనాల మహోత్సవాలు..

### అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలి : నీలం మధు ముదిరాజ్





పటాన్ చెరు(వాయిస్ టుడే): మన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగ ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో, వైభవంగా ప్రారంభమైంది. గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ఊరంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ప్రతి ఇల్లూ పసుపు, కుంకుమలు, తోరణాలతో శోభాయమానంగా మారింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే దుర్గమ్మ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నీలం మధు ముదిరాజ్ భారీ ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ నాలుగు రోజుల ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా మొదటిరోజు మంగళవారం గ్రామం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. కట్టమైసమ్మ జాతరతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని, గ్రామ దేవత కట్టమైసమ్మ తల్లికి పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించి, మంగళహారతులు పట్టి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.

రెండవ రోజైన బుధవారం దుర్గమ్మ జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దివ్య దర్శనం కల్పిస్తున్నారు. మూడవ రోజు గురువారం పోచమ్మ జాతర జరగనుంది. ఈ రోజున గ్రామప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి, తమ కష్టాలను తీర్చి కుటుంబాలను చల్లగా చూడాలని ఆ వేడుకల ద్వారా అమ్మవారిని ప్రార్థించనున్నారు. ఉత్సవాల్లో నాల్గవ రోజు శుక్రవారం దుర్గమ్మ బోనాల పండుగ అత్యంత వైభవంగా జరగనుంది. గ్రామ ఆడపడుచులు ఆధ్యాత్మిక నిష్టతో, భక్తిప్రపత్తులతో బోనాలను శిరస్సున ధరించి, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ ఆలయానికి చేరుకోనున్నారు. బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందనున్నారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి పటాన్‌చెరు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించే ఈ ఉత్సవాలలో భక్తులందరూ విశేషంగా పాల్గొని, అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొంది, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం, సామాజిక వివక్షలే మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ అజైలియు నియుమై



పటాన్ చెరు(వాయిస్ టుడే): పేదరికం, నిరుద్యోగం, లింగ అసమానత, సామాజిక వివక్షలను మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా హైదరాబాదు విశ్వవిద్యాలయం, సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అజైలియు నియుమై అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'భారతదేశంలో మానవ అక్రమ రవాణాపై అంతర్ విభాగ పరిశోధన ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. జీఎస్ హెచ్ఎస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నియుమై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా యొక్క సంక్లిష్టమైన, బహుముఖ స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దీనిని ఒకే విజ్ఞాన శాస్త్ర దృక్కోణంతో అర్థం చేసుకోలేమని ఆమె స్పష్టీకరించారు. అక్రమ రవాణాకు ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక అంశాలలో మూలాలు ఉన్నాయని, అందువల్ల దీనికి సోషియాలజీ, చట్టం, ప్రజా విధానం, అర్థశాస్త్రం, ప్రజారోగ్యం, సాంకేతికతతో కూడిన అంతర్ విభాగ పరిశోధన విధానం అవసరమని చెప్పారు.

అక్రమ రవాణా కేసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, శిక్షా రేట్లు తక్కువగా ఉన్నాయని, దీనివల్ల చాలా మంది నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని డాక్టర్ నియుమై అన్నారు. ఆధునిక బానిసత్వాన్ని పోలిన రూపాలలో మానవ అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందన్నారు. వ్యవస్థీకృత నేర నెట్ వర్కులు ఈ రంగంలో పరిశోధనను ప్రత్యేకంగా సవాలుగా మారుస్తున్నాయని విచారం వెలిబుచ్చారు. అర్థవంతమైన క్షేత్రస్థాయి పని కోసం బాధితులతో నమ్మకాన్ని పెంచుకోవడం చాలా అవసరమని, అదే సమయంలో వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో, బాధితులకు మద్దతు ఇవ్వడంలో సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ చేసిన కృషిని డాక్టర్ నియుమై ప్రత్యేకంగా గుర్తిస్తూ, ప్రజ్వల, చైతన్య మహిళా మండలి, మై ఛాయిసెస్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారాన్ని ఆమె ప్రశంసించారు.

అక్రమ రవాణాను అరికట్టడానికి బలహీన వర్గాల కోసం పటిష్టమైన విధానాలు, పునరావాస చర్యలు, ఆర్థిక సహాయం అవసరమని డాక్టర్ నియుమై నొక్కి చెప్పారు. బాధితులు సమాజంలో తిరిగి కలిసిపోవడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సామాజిక కళంకం తరచుగా తిరిగి అక్రమ రవాణాకు దారితీస్తుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ నియుమై జవాబిస్తూ, విధాన రూపకర్తలకు సమాచారం అందించడం, భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహితంగా మార్చడానికి సమర్థవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయడంలో తోడ్పడటమే తన పరిశోధన అంతిమ లక్ష్యమని అన్నారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ వ్యాపారం తరువాత ప్రపంచంలో అత్యంత లాభదాయకమైన వ్యవస్థీకృత నేరాలలో మానవ అక్రమ రవాణా ఒకటి ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు, పరిశోధకులు, చట్ట అమలు సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. తొలుత, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ అతిథిని స్వాగతించగా, అదే విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రోమా భట్టాచార్య వందన సమర్పణ చేశారు.



## తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక

హైదరాబాద్, ఆగస్టు 04: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల అన్నారు. మంగళవారం నారాయణగూడ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) ప్రాంగణంలోని దుర్గాదేవి ఆలయంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని బోనాల వేడుకలను ప్రారంభించి ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాస్ రావు, ముజీబ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎం. సత్యనారాయణగౌడ్, రాసూరి జ్ఞానేశ్వర్, బంగ్లా సుశీల్, ఎం.శ్రీనివాస్ రావు, నవీన్ కుమార్, శ్రీకాంత్, మహేష్, ప్రదీప్, సంతోష్, నరేష్, ప్రశాంత్, డి.ప్రభాకర్, కన్నె రమేష్ యాదవ్, బల్వీర్, డాక్టర్ విజయశాంతి, డాక్టర్ ఉమా, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ సాయితేజ, జగన్మోహన్ మోహన్ రావు, డాక్టర్ రమా, శైలజ, ముకరాల చంద్రశేఖర్ గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, డాక్టర్ అయోషా, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సబిత, డాక్టర్ దివ్యకీర్తి, డాక్టర్ కలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై దశలవారీ పోరాటం

**పిఆర్సీ ప్రకటించేవరకు నల్ల బ్యాడ్జీలతో విధులకు**

**ఆగస్టు 29 న ఇందిరా పార్క్ లో మహా ధర్నా**

**స్పందించకపోతే సెప్టెంబరులో చలో అసెంబ్లీ**

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి)**



సికింద్రాబాద్, ఆగస్టు 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుయస్పిసి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో యుయస్పిసి నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 15% నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యుకెజి కే పరిమితం చేశారని, ప్రీప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12.00 గంటల వరకే నడపాలన్నారు కానీ, ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4.00 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12.00 తర్వాత పసి పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.

ప్రాథమిక విద్యకు నష్టదాయకమైన జిఒ 25 ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డిఈఒ, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఇఒ, అన్ని మండలాలకు ఎంఈఒ పోస్టులు మంజూరు చేయాలని, పిఒ 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని యుయస్పిసి నాయకులు మండిపడ్డారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, టెట్ లో సర్వీసు వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డియస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బిసి, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్ స్కూల్స్ ను, ఎయిడెడ్ స్కూల్స్ ను విద్యాశాఖలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జిఒ 317 బాధితులకు న్యాయం చేయాలని, జిఒ 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (డిఎ) ను వెంటనే ప్రకటించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను ప్రతినెల రూ 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని యుయస్పిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఈ డిమాండ్ల పరిష్కారానికి గాను దశలవారీ పోరాటాలు నిర్వహించాలనీ నిర్ణయించింది. ఆగస్టు 7న పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, పిఆర్సీ ప్రకటించే వరకు ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలనీ పిలుపునిచ్చింది. ఆగస్టు 12,13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండంలు, ఆగస్టు 19 న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని, ఆగస్టు 29న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించిన పక్షంలో సెప్టెంబర్ లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని ప్రకటించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చావ రవి, ఎ వెంకట్ (టిఎస్యుటిఎఫ్), సిహెచ్ అనిల్ కుమార్, ఎన్ తిరుపతి(టిపిటిఎఫ్), ఎం సోమయ్య, టి. లింగారెడ్డి (డిటిఎఫ్), కొమ్ము రమేష్ (బిటిఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ,ఎస్టీ టిఎఫ్), ఎస్ హరికిషన్ (టిటిఎ), బి కొండయ్య (ఎంఎస్ టిఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీఎస్టీ యుయస్) పాల్గొన్నారు

## భారీ టికెట్ తనిఖీ చేపట్టిన దక్షిణ మధ్య రైల్వే

### తనిఖీల్లో రూ.30.53 లక్షల జరిమానా వసూలు

సికింద్రాబాద్, ఆగస్టు 4 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే ఒక్క రోజులో చేపట్టిన టికెట్ తనిఖీల్లో 30.53 లక్షల జరిమానా వసూలు చేశారు. రైల్వే వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 3న సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల పరిధిలో భారీ టికెట్ తనిఖీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 186 మంది టికెట్ తనిఖీ సిబ్బంది పాల్గొని మొత్తం 169 రైళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా టికెట్ లేకుండా లేదా అనధికారికంగా ప్రయాణిస్తున్న వారు, బుక్ చేయని లగేజీతో ప్రయాణిస్తున్న ప్రయాణికులను గుర్తించడంతో పాటు రైల్వే ప్రాంగణాల్లో ధూమపానం, చెత్త వేయడం, అనుమతి లేకుండా వ్యాపారం నిర్వహించడం వంటి నిబంధనల ఉల్లంఘన లపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో టికెట్ లేకుండా లేదా అనధికారికంగా ప్రయాణిస్తున్న, బుక్ చేయని లగేజీ కలిగి ఉన్న మొత్తం 4,121 మంది ప్రయాణికులను గుర్తించి రూ.30.53 లక్షల జరిమానా వసూలు చేశారు. రైల్వే ప్రాంగణంలో చెత్త వేయడంతో 35 మందికి రూ.7,300, అనుమతి లేకుండా వ్యాపారం నిర్వహించిన 19 మంది వ్యాపారులకు రూ.38,000, ధూమపానం చేసిన ఇద్దరు ప్రయాణికులకు రూ.4,000 జరిమానా విధించారు. డ్రైవ్ సందర్భంగా టికెట్ తనిఖీ సిబ్బంది వివిధ ఉల్లంఘనలకు విధించే జరిమానాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రైళ్లలో, రైల్వే ప్రాంగణాల్లో ధూమపానం వల్ల సంభవించే అగ్నిప్రమాదాల ప్రమాదాన్ని వివరించడంతో పాటు, పరిశుభ్రతను కాపాడేందుకు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వాణిజ్య విభాగం అధికారులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అభినందించారు. టికెట్ తనిఖీలు టికెట్ లేని, అనధికారిక ప్రయాణాలను అరికట్టడంలో, నిజాయితీగా టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో, రైల్వే వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే టికెట్‌తోనే ప్రయాణించాలని, టికెట్ తనిఖీ సిబ్బందికి సహకరించాలని, సురక్షితమైన, పరిశుభ్రమైన మరియు క్రమబద్ధమైన రైల్వే ప్రయాణానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.



## అంబర్ పేట్ బోనాలకు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, ఆగస్టు 04: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ బోనాలు నిలుస్తాయని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆషాడ మాస బోనాల సందర్భంగా అంబర్ పేట్ లో నిర్వహించే బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ.. కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, అంబర్ పేట్ మహంకాళి దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున గౌడ్, కాంగ్రెస్ యువ నేత దిలీప్ కుమార్ నేత తదితరులు మహేష్ కుమార్ గౌడ్, సిడబ్ల్యుసి వర్కింగ్ కమిటీ సభ్యుడు గిరుగు రుద్రరాజ్ లను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బోనాలు అత్యంతగా వైభవంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని తెలిపారు. దేవాలయ అలంకరణ కోసం ప్రభుత్వం బోనాల పండుగకు ప్రత్యేక నిధులను కేటాయించిందన్నారు. తెలంగాణ ప్రజలు బోనాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబం బోనాల పండుగ

### మధుయాష్కి గౌడ్

### బోనాల చెక్కులు పంపిణీ చేసిన మధుయాష్కి, సిరిసిల్ల రాజయ్య రాంరెడ్డి

ఎల్ బి నగర్ ఆగష్టు 4(వాయిస్ టుడే): నగరంలో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని దేవాలయ కమిటీలకు నిధులు మంజూరు చేసిందని.. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ఆయా దేవాలయ కమిటీలకు మంజూరైన బోనాల చెక్కులను సోమవారం కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుయాష్కి గౌడ్ తో పాటు తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. బోనాల పండుగ అంటేనే తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలకు ప్రాధాన్యతనిస్తూ నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , వజీర్ ప్రకాష్ గౌడ్ ఈవో శోభన్ బాబు డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీ మాజీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టరేట్ ఆర్చి ఆకర్షణీయంగా నిర్మించాలి

**ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి..**

**అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి..**

**-- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్, ఆగస్టు 4 (వాయిస్ టుడే) : నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్‌కు చెందిన తప్పిపోయిన మహిళను భద్రంగా గుర్తించిన కరీంనగర్ రూరల్ పోలీసులు




కరీంనగర్ ఆగస్టు 4 (వాయిస్ టుడే): నిన్న రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న వంతెన సమీపంలో ఓ గుర్తుతెలియని మహిళ ఒంటరిగా నిలబడి ఉన్నట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందింది. వెంటనే ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని, మహిళను భద్రంగా తమ ఆధీనంలోకి తీసుకొని విచారించారు. విచారణలో ఆమె తన పేరు రూపా రాథోర్, వయస్సు సుమారు 35 సంవత్సరాలు, తండ్రి పేరు రామ్ గోపాల్ రాథోర్, స్వగ్రామం ఖాటిమా, ఉదమ్ సింగ్ నగర్ జిల్లా, ఉత్తరాఖండ్ రాష్ట్రం అని తెలిపింది. మరింత విచారణలో కుటుంబ కలహాల కారణంగా భర్తతో గొడవపడి, సుమారు వారం రోజుల క్రితం ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి వివిధ వాహనాల్లో ప్రయాణిస్తూ కరీంనగర్‌కు చేరుకున్నట్లు తెలిపింది. అనంతరం కరీంనగర్ బస్టాండ్‌లో ఓ బస్సు ఎక్కగా, టికెట్‌కు డబ్బులు లేకపోవడంతో బస్సు సిబ్బంది ఇరుకుల గ్రామ సమీపంలో దింపివేసినట్లు వివరించింది. మహిళ తెలిపిన వివరాల ఆధారంగా ఆమె కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు ఫోన్ ద్వారా సంప్రదించగా, గత వారం రోజులుగా ఆమె కనిపించకపోవడంతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. తాము కరీంనగర్‌కు వచ్చి ఆమెను తీసుకెళ్తామని కూడా పోలీసులకు తెలియజేశారు. మహిళ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆమెను కరీంనగర్‌కు తరలించి శక్తి కేంద్రంలో సురక్షితంగా ఉంచారు. మహిళ కుటుంబ సభ్యులు లేదా ఉత్తరాఖండ్ పోలీసులు వచ్చిన అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి వారికి అప్పగించనున్నట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.



## మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన

కరీంనగర్ ఆగస్టు 4 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 59వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 60వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులక శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక కాలనీల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , కార్పొరేటర్లు మజీద్ హుస్సేన్, నసీం సుల్తానా ఇబ్రహీం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఫస్ట్ కిడ్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అత్యధిక బంగారు పతకాలు మరియు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కరీంనగర్ ఆగస్టు 4 (వాయిస్ టుడే): అథ్లెటిక్స్ క్రీడలలో ప్రధాన పాత్ర పోషిస్తుంది, అథ్లెటిక్స్ లో వివిధ రకాల క్రీడలు కలవు, అథ్లెటిక్స్ క్రీడలకు మూలాధారమని, ప్రతి క్రీడాకారునిలో వేగం, బలం, ఓర్పు, చురుకుదనాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ పెంపొందించడంలో అథ్లెటిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని పరుగులు, జంప్స్, త్రోస్ వంటి విభాగాల ద్వారా విద్యార్థుల సహజ ప్రతిభ వెలుగులోకి వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ పోటీలు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వ స్ఫూర్తిని పెంచుతాయని, గెలుపు-- ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చే గొప్ప వేదిక అథ్లెటిక్స్ అని, పాఠశాల స్థాయి నుంచే అథ్లెటిక్స్‌కు ప్రోత్సాహం అందించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ఇటీవల కాలంలో , కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించినటువంటి 1వ కిడ్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో పాఠశాలకు చెందినటువంటిలి లిఓ.ఆశ్రిత, 4వ తరగతి, అండర్ -10 విభాగం లో 60 మీటర్ల పరుగులో బంగారు పతకం.



ఆరుష్, 7వ తరగతి, అండర్ 12, స్టాండింగ్ లాంగ్ జంప్ విభాగంలో బంగారు పతకం 1 కేజీ షాట్ పూట్ మరియు బ్యాక్ త్రో పోటీలలో రజత పతకం

పైజాన్, 5వ తరగతి, అండర్-12, 60 మీటర్ల పరుగుల విభాగంలో బంగారు పతకం, 400 మీటర్ల పరుగులో బంగారు పతకం.

సాకీబ్, 8వ తరగతి, అండర్ 14 విభాగంలో, కిడ్ జావలిన్ త్రోలో - రజత పతకం

మాన్విత, 4వ తరగతి, అండర్ -10 విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్‌లో, రజత పతకం మరియు 60 మీటర్ల పరుగులో కాంస్య పతకం

సిద్ధాంత్, 7వ తరగతి, అండర్ 12 విభాగంలో, స్టాండింగ్ లాంగ్ జంప్ లో రజత పతకం

ప్రణ్య, 4వ తరగతి, 300 మీటర్ల పరుగు, కాంస్య పతకం

ప్రిధన్,3వ తరగతి,అండర్-8, 150 మీటర్ల పరుగు, కాంస్య పతకం

బంగారు పతకాలు సాధించిన వారందరూ కూడా త్వరలో అనగా ఈనెల 7వ తేదీన హన్మకొండలోని జె.ఎన్. స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలు ఘనంగా నిర్వహించబడునని మరియు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ వారిలో చైతన్యం నింపుతూ విజయాలు సాధించాలనే లక్ష్యంతో అద్భుతమైన శిక్షణ కొనసాగుతుందని వారు చెప్పారు. విజేతలందరికీ పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో ఇంటింటికి తెలుగుదేశం

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)ఆగస్టు 04: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి పట్టణమునందు ఈరోజు 25 వార్డు యందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి కరపత్రాలు పంపిణీ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం,ఉద్యోగ ఉపాధి అవకాశాలను ప్రజలకు వివరించడం జరిగినది అలాగే వార్డుల యందు సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా శాసనసభ్యులు వారికి తెలియపరచి చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు జి విజయకుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంత రమేష్ యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్ కిట్టు దేవస్థానం పాలకమండలి సభ్యులు గుర్రప్ప శెట్టి , పార్టీ నాయకులు అశోక్, అభి, వెంకీ లు పాల్గొనడం జరిగినది.




## నవాబుపేట పోలీస్ స్టేషన్ రికార్డు పరిశీలించిన ఎస్పీ డి.జానకి

నవాబు పేట్ ఆగస్టు 4 (వాయిస్ టుడే) : (జడ్చర్ల)నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్‌లు, కేసు రికార్డులు, స్టేషన్ నిర్వహ, సీసీటీఎన్ఎస్ నమోదు వివరాలు, పెండింగ్ కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ , పెండింగ్ కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, రాత్రి గస్తీని మరింత పటిష్ఠంగా నిర్వహించడం, గ్రామస్థాయి సమాచార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం ఎస్సై నరేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మీ ఇంటికీ మన కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు



శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)ఆగస్టు 04: శ్రీకాళహస్తి మండలం అమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో మీ ఇంటికీ మీ సుధీరన్న కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకూ వెళ్లి,మన కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం మరియు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరిగింది. గత 2024 జూన్ 12 నుండి ఇప్పటి వరకు మన అమ్మపాలెం గ్రామానికి రూ. 7.84 కోట్లకు పైగా నిధులతో కూటమి ప్రభుత్వం సంక్షేమ లబ్ధిని చేకూర్చింది.ఇందులో భాగంగా 206 మంది లబ్ధిదారులకు రూ. 3.59 కోట్ల విలువైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 373 మంది రైతులకు రూ. 1.00 కోటి పైచిలుకు అన్నదాత సుఖీభవ లబ్ధి, 521 మందికి రూ. 67.73 లక్షల తల్లికి వందనం సాయం, అలాగే 32 పొదుపు సంఘాలకు రూ. 2.16 కోట్ల రుణాలను అందించాము వీటితో పాటు డ్రింకింగ్ వాటర్ బోర్లు,సీసీ రోడ్ల నిర్మాణం,ఆటో డ్రైవర్లకు సాయం,పశుగ్రాసం, ఉచిత యూరియా మరియు పి యం ఏ జె ఏ వై ప్రోగ్రామ్ ద్వారా సీసీ డ్రైన్ల నిర్మాణ పనులను పూర్తి చేశాము పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలు తెలిపిన స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, రానున్న రోజుల్లో వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బిజెపి కోలా ఆనంద్ నా వెంట పాల్గొన్న ఎన్డీయే కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు మరియు నా ఆత్మీయ అమ్మపాలెం గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

## బెల్ట్ షాపులు నిలిపివేయాలని నిర్వాహకులకు నోటీసులు



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 4 (వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామంలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నిలిపివేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని, వెంటనే వాటిని మూసివేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత నిర్వాహకులకు నోటీసులు అందజేసినట్లు కార్యదర్శి తెలిపారు. నోటీసులను పట్టించుకోకుండా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగిస్తే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం--2018, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 270, తెలంగాణ ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 34 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు, స్థానిక ఎస్ఐ, మండల పంచాయతీ అధికారి తదితర సంబంధిత అధికారులకు కూడా సమాచారం అందించినట్లు వెల్లడించారు.

## ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాల పంపిణీ

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ ఆగస్టు 4 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 8 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ నుండి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువు కోవాలంటే లక్షలు ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడ్డది ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులను ఫీజులు కట్టాలి అని యాజమాన్యాలు వేధిస్తూ ఉంటే దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు చదువులను మానిసే పరిస్థితి మన తెలంగాణలో ఏర్పడడం బాధాకరం విద్యాశాఖ మంత్రిగా స్వయంగా ముఖ్యమంత్రి గారి వ్యవహరిస్తున్న ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతా ఉంటే కూడా ఎందుకు స్పందించడం లేదు అని ఆయన అన్నారు మరోపక్క కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్స్



ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడ్డది కాబట్టి ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ నుపూర్తిస్థాయిలో విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో.. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, బీసీ యువజన సంఘం నియోజకవర్గ నాయకులు మునగాల శైలేందర్, బీసీ జేఏసీ పట్టణ నాయకులు దాసరాజు జయరాజ్, సైదా నాయక్, రవీందర్ నాయక్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పిరమిడ్ ధ్యానశిక్షణ మానవాళికి ఎంతో ఉపయోగకరం

## తొర్రూరులో ఘనంగా శాఖాహార ర్యాలీ



తొర్రూరు, ఆగస్ట్ 4 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరులో ఘనంగా శాఖాహార మహా ర్యాలీ నిర్వహించారు.పిరమిడ్ మాస్టర్స్ జున్నుతుల కిషన్ రెడ్డి పిరమిడ్ ధ్యాన కేంద్రం శిక్షణ మానవాళికి ఎంతో ఉపయోగకరం అన్నారు. తొర్రూరు పాటి మీది శివాలయంలో గత 50 రోజులుగా నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్స్ ధ్యానం మరియు శాఖాహారం ద్వారా ఆరోగ్యకరమైన ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని ప్రజల్లో చైతన్య కల్పిస్తూ తమ సందేశాన్ని ఇచ్చారు. దేహమే దేవాలయమని శాఖాహారమే అమృత ఆహారం అనే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొరూరు పట్టణంలోని మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ ఎల్ వై ఆర్ గార్డెన్ రోడ్డు మీదుగా తొర్రూరు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. . అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తొర్రూరు కేంద్రంలో ధ్యాన శిక్షణలో పాల్గొన్న వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ జొన్నుతుల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్వాస మీద ధ్యాస ద్వారా జ్ఞానం పొందడం జరుగుతుందని, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత శక్తి పెరుగుతుందని, విశ్వశక్తి ఉత్పన్నమవుతుందని తద్వారా మనలో ఉన్నటువంటి అనేక రకమైనటువంటి ప్రాణాంతకరమైన వ్యాధులు కూడా మాయమయ్యే శక్తి ఈ ధ్యానానికి ఉందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 108 యోగ మార్గాలలో బ్రహ్మర్షి పత్రీజీ మహర్షి సూచించిన ఈ శ్వాస మీద ధ్యాస ద్వారా పండిత పామరులు ప్రతి ఒక్కరు తేలికగా సాధన చేసేటువంటి ఈ ధ్యానం మహోన్నతమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్స్ శైలజ విమల కిషన్ రెడ్డి దయాసాగర్ నాగమణి సీతయ్య రమేష్ రాజేందర్ రవీందర్ నవీన్ రెడ్డి, పిరమిడ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భూపతి రాజు, హనుమకొండ నుండి నవీన్ రెడ్డి తొర్రూరు ధ్యాన కేంద్ర నిర్వాహకులు శోభన్ బాబు, శేఖర్ ,రామ్మూర్తి, సూర్యనారాయణ, దామోదర్ ,శోభన్ బాబు, రాధా ఇమ్మడి లక్ష్మయ్య సీనియర్ నాయకులు గుండాల నరసయ్య, సామాజిక సేవకులు సాహితీ వేత్త ఇమ్మడి రాంబాబు, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్స్, 50 రోజులు శిక్షణ పొందిన ధ్యానులు పాల్గొన్నారు.



## స్వర్ణ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీటి విడుదల

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 100 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాల పంట పొలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేశారు. వ్యవసాయానికి సాగునీరు అత్యంత కీలకమైన నేపథ్యంలో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదలతో దిగువ ప్రాంతాల్లోని వేల ఎకరాల పంటలకు సాగునీటి అందుబాటు మెరుగుపడి, రైతులు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అదేవిధంగా, స్వర్ణ ప్రాజెక్టు గేట్ల లీకేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రాజెక్టు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మరియు సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని, రైతుల అవసరాన్ని బట్టి రానున్న రోజుల్లో ఈ నీటి విడుదలను పెంచనున్నట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి విలాస్,జిలా బీజేవైఎం అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావు, బడి పోతన్న, వెంకటేష్, జౌళి గ్రామ సర్పంచ్ కొమ్ము సురేందర్, చెన్న రాజేశ్వర్, తిరుమల చారి, విజయ్, నారాయణ, కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు అనిల్, రైతులు, పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఝరాసంగం ఎంపీడీవో పి. మంజుల

ఝరాసంగం, ఆగస్టు 4 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి. మంజుల మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వసతి గృహంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. తాగునీటి సరఫరా, విద్యుత్, మరుగుదొడ్లు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, ప్రహరీ గోడ పరిస్థితి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని, హాస్టల్ రికార్డులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో బీసీ వసతి గృహ వార్డెన్ శారదతో పాటు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్మల్ డిస్టిక్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగ పోటీలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: తెలంగాణ స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్మల్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగ పోటీలు కల్లూరు లోని సాయిబాబా మందిర్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా యోగరత్న డాక్టర్ ప్రభాకర్ వచ్చారు అదేవిధంగా అబ్జర్వర్ గా సంగీత తేజస్విని వచ్చారని నిర్మల్ డిస్ట్రిక్ట్ యోగ ప్రెసిడెంట్ డాక్టర్ అన్నపూర్ణ మరియు జనరల్ సెక్రెటరీ మల్లేష్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు హాజరయ్యారు వారి వారి ప్రతిభను కనబరిచి బంగారు రజత కాన్స్య పథకాలతో పాటు ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఎం ప్రదీప్ సంగెశీ, సతీష్ , రామకృష్ణ, ఎస్ మౌనిక , ఎస్ మురళి, రజిత , ఈ పవిత్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరము యోగ గురువులకు శాలువాతో సన్మానించడం జరిగింది.

## శ్రీ దత్త సాయి గండి రామన్న ఆలయ చైర్మన్ సన్మానించిన సోన్ కాంగ్రెస్ నాయకులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: శ్రీ దత్త సాయి గండిరామన్న నిర్మల్ ఆలయ చైర్మన్ గా నియమితులైన శ్రీ కొట్టే శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన సోన్ మండల కాంగ్రెస్ నాయకులు గాండ్ల లింగన్న అజహర్, నవకాంత్ కుమార్, నర్సయ్య. తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్ పనిముట్ల పంపిణీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: నిర్మల్ జిల్లా సోన్ మండలం గాంధీనగర్ లిఫ్ట్ పోచంపాడు గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్ రైన్ కోటు పనిముట్లలో సర్పంచ్ ఆమని బసవరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం లో పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. చిత్త సేకరణలో గ్రామస్తులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వార్డు సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## లక్ష్మణచందా మండలం పీచర గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్.హెచ్.జీ. వి.ఓ. భవనం ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం పీచర గ్రామంలో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల (స్ హెచ్ జి) వి.ఓ. భవనాన్ని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, మండల నాయకులు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, ఓస రాజు, జీవన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహిళా సమైక్య సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్య, మధ్యతరగతి ఉపశమనం

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)ఆగస్ట్ 04: బహిరంగ మార్కెట్‌లో రోజురోజుకూ పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు తక్షణ ఉపశమనం కల్పిస్తూ, వారిపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే మన కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం ఇందులో భాగంగా మన శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 20 ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలలో భాగంగా ఈరోజు తొట్టంబేడు మండలంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రైస్ మిల్ కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది.మన ప్రత్యేక కౌంటర్ల ద్వారా బయట మార్కెట్‌లో రూ. 62 ఉన్న బి పి టి స్టీమ్ బియ్యాన్ని కిలో కేవలం రూ. 52లకే, అలాగే బయట రూ. 58 ఉన్న బి పి టి రా బియ్యాన్ని కిలో కేవలం రూ. 50లకే సబ్సిడీ ధరలకు అందిస్తున్నాము. ఆధార్ కార్డు ప్రాతిపదికన ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, మన నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి బిజెపి కోలా ఆనంద్ టిడిపి నాయకులు బిజెపి నాయకులు కూటమి కూటమి ప్రభుత్వం పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతంలో యువత ముందుండాలి

### సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్

రాయికల్(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు.రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి రావాలని సూచించారు.యువత తమ ప్రతిభ,సేవా దృక్పథం,నిబద్ధతతో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడంతో పాటు సామాజిక సేవలో ముందుండాలని కోరారు.దేశాభివృద్ధి,రాష్ట్ర ప్రగతిలో యువశక్తి కీలకమని పార్టీ బలోపేతానికి యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ యువతకు సముచిత ప్రాధాన్యతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుస సాయి,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం,అనుమల్ల చింటూ,కాశిరెడ్డి సంజీవ్,మోర చైతన్య, గుండేటి రూపేష్,నరంశెట్టి మనోజ్,గట్టు బంటు,సింగని వరుణ్,శ్రీరాముల సాయి, పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శివ,శ్రీకాంత్, సాయి, హరీష్, జలపతి,మధు,యూత్ నాయకులు పాల్గొన్నారు.



## రాయికల్‌లో ఎమ్మెల్యే పరామర్శ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పురపాలక సంఘం పరిధిలో ఉన్నాయి మాజీ కౌన్సిలర్ లు మ్యాకల కాంతారావు,మ్యాకల రమేష్ ల సోదరుడు మ్యాకల గంగాధర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు,పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, సర్పంచ్ బెజ్జంకి మోహన్,నాయకులు గంద్ర అచ్యుతరావు,గన్నే రాజారెడ్డి,సుదవేణి మురళి,సింగని రమేష్,మహేందర్ బాబు,తంగేళ్ల రమేష్,మొఖిద్,తిరుపతి గౌడ్,నిమ్మల శేఖర్,విజయ్, తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 04: తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా కమీటి సభ్యులు ,మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను కలిసి, శాలువ కప్పి పుష్ప గుచ్చం అందించి , జిల్లాలో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ,వివరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టీ జె ఏ అధ్యక్షులు అరుగుల పోశెట్టి ప్రధాన కార్యదర్శి మరాజు గంగాధర్ ఉపాధ్యక్షుడు ఎనుగందుల సతీష్ కార్యదర్శి సి హెచ్ నర్సయ్య సోషల్ మీడియా కన్వీనర్ అంకం శ్రీనివాస్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.



VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

హైదరాబాద్
బుధవారం 5 ఆగస్టు 2026



## పుస్తక పఠనంతో పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచాలి: జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ భావిష్ మిశ్రా అకస్మాత్తుగా తనిఖీ చేశారు. చిన్నారులకు అహల్లాదకరమైన వాతావరణం విద్యా అందించాలని. రోజు తెలుగు ఇంగ్లీష్ కథలు చదివించడం ద్వారా భాష నైపుణ్యం చదువుపై ఆసక్తి పెరుగుతుందనీ సూచించారు. విద్యార్థులను ప్రశ్నించి సరైన జవాబు చెప్పిన వారికి పెన్నులు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ దర్శనం భోజన్న జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఫలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పోరాటం

**సహాయ నిరంకరణను విరమించుకోవాలని ఉడుంపూర్ గ్రామస్తులకు తెలిపిన ఎమ్మెల్యే**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 04: ఆదివాసీ యువకుల పైన అటవీ శాఖ అక్రమ దాడులను నిరసిస్తూ గిరిజనుల పక్షాన నిలుస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేసిన పోరాటానికి ఫలితంగా ఈరోజు ఇంధన్ పల్లి ఫ్ ర్ ఓ లక్ష్మీ నారాయణ నీ సస్పెండ్ చేస్తూ అటవీ శాఖ ఉన్నత అధికారులు జారీ చేసిన ఉత్తరాలను స్తానిక గ్రామస్తులు గుర్తించి సహాయ నిరాకరణ విరమించుకోవాలని గ్రామస్తులకు తెలిపిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .అటవీ శాఖ అధికారులు గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడాన్ని సహించం అని,ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్తానిక గ్రామ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.మన ప్రాంత అబివృద్ధి కొరకు స్తానిక ప్రజలంతా ఐకమత్యంతో ఉండాలని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్,గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీరాముని ధర్మాన్ని పాటించాలి

తొర్రూరు, ఆగస్ట్ 4 వాయిస్ టుడే : శ్రీరామచంద్రస్వామి ధర్మ నిరతిని అందరూ పాటించాలని సోమారం గ్రామ సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి తెలిపారు. చిన్న జీయర్ స్వామి సంకల్పించిన శ్రీరామ హృదయ కలశం కార్యక్రమం మంగళవారం మండలంలోని సోమారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నామస్మరణతో గ్రామ పురవీధులు మార్మోగాయి. శ్రీరామ హృదయ కలశాన్ని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగమూర్తి మాట్లాడుతూ.... ప్రతి ఇంటిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడం, కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొల్పడం అనే లక్ష్యాలతో చిన్న జీయర్ స్వామి రూపొందించిన ఒక ఆధ్యాత్మిక ఉద్యమమే శ్రీరామ హృదయ కలశం కార్యక్రమం అని తెలిపారు. ఇది శ్రీరామ నామస్మరణ, ప్రార్థన, కుటుంబ సమిష్టి ఆరాధనకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పుత్రునిగా, భర్తగా, సోదరునిగా, మిత్రునిగా, రాజుగా తన ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించి సమస్త జాతికి శ్రీరాముడు మార్గదర్శకుడయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి ఆలయ ధర్మకర్త కుందూరు భరత్ రెడ్డి,ఆలయ పూజారులు రామాచార్యులు, స్థానికులు రాము, కుందూరు శోభారాణి, కుందూరు తిరుమల్ రెడ్డి, కుందూరు గీతా దేవి, డాక్టర్ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతుల ఆందోళన

తొర్రూరు, ఆగస్ట్ 4 వాయిస్ టుడే : తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామం నుండి కంటాయపాలెం గ్రామానికి తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అమ్మాపురం, కంటాయపాలెం గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం వాగు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద బ్రిడ్జి మంజూరైనప్పటికీ, రూ.2.95 కోట్లతో సృజన కన్స్ట్రక్షన్ టెండర్ వేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాగు ఉధృతి కారణంగా చుట్టుపక్కల రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే వాగు దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి కొత్తవారికి టెండర్ ఇచ్చి బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అమ్మాపురం మాజీ ఎంపీటీసీ దోనుక ఉప్పలయ్య, పాక వెంకన్న, పాక యాకయ్య, పేరబోయిన అశోక్, పేరబోయిన యాదగిరి, పాక అమరేందర్, పాక బ్రహ్మం గుంటుక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాటలు కోటలు దాటుతాయి... పనులు మాత్రం కాజీపేట బ్రిడ్జి వద్దే ఆగిపోతాయి

**ఫాతిమానగర్ ఫ్లైఓవర్ పనుల జాప్యంపై బీజేపీ ఆగ్రహం – బ్రిడ్జి వద్ద ధర్నా**

**"మేడారం జాతరకు పూర్తి చేస్తామన్న హామీ ఏమైంది?"**

**ప్రశ్నించిన రాష్ట్ర నాయకురాలు రావు పద్మారెడ్డి**



కాజీపేట, ఆగస్టు 04 (వాయిస్ టుడే): "ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి... పనులు మాత్రం కాజీపేట బ్రిడ్జి వద్దే ఆగిపోతాయి" అంటూ బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మారెడ్డి విమర్శించారు. కాజీపేట ఫాతిమానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఫాతిమానగర్ బ్రిడ్జి వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న రావు పద్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మేడారం జాతరకు ముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ గడువు ముగిసినా పనులు పూర్తికాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన పనులు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ముందుకు సాగకపోవడంతో ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో రూ.78 లక్షల అంచనాతో టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. పనుల ఆలస్యానికి రైల్వే అనుమతులను సాకుగా చూపవద్దని హెచ్చరించిన ఆమె, కాంట్రాక్టర్ పనులు ప్రారంభిస్తే కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, అశ్విని వైష్ణవ్ దృష్టికి విషయం తీసుకెళ్లి రైల్వే అనుమతులు వెంటనే వచ్చేలా బీజేపీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోయినా కాంట్రాక్టర్లు భయపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే పెండింగ్ బకాయిలన్నీ చెల్లిస్తామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫాతిమానగర్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రావు పద్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, పులి సర్వోత్తం రెడ్డి, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన మడికొండ పోలీసులు

**ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న వ్యక్తిని సాహసోపేతంగా రక్షించిన పోలీసులు**

**అప్రమత్తంగా స్పందించిన పెట్రోలింగ్ సిబ్బంది.. చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు**



కాజీపేట, ఆగస్టు 04 (వాయిస్ టుడే): ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి ప్రాణాలు మడికొండ పోలీసుల అప్రమత్తతతో నిలిచాయి. ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న వ్యక్తిని మంటల నుంచి సాహసోపేతంగా రక్షించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. మడికొండ పోలీసుల కథనం ప్రకారం మంగళవారం సాయంత్రం సుమారు 6:45 గంటలకు మడికొండ పెట్రోకార్ సిబ్బంది అయినటువంటి కానిస్టేబుళ్లు సంపత్, గోవర్ధన్ అమ్మవారిపేట ఎక్స్‌రోడ్డు సమీపంలోని శ్రీ సాయినాథ్ వెంచర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో కరీమాబాద్‌కు చెందిన మెరుగుపవన్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

ఈ ఘటనను గమనించిన కానిస్టేబుళ్లు వెంటనే మంటలను అదుపులోకి తీసుకురావడంతో పాటు మడికొండ సీఐ పుల్యాల కిషన్‌కు సమాచారం అందించారు. సీఐ ఆదేశాలతో వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. అనంతరం సీఐ పుల్యాల కిషన్, ఎస్ఐ రాజబాబు, ఏఎస్ఐ మహిపాల్ రెడ్డి ఇతర సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన బాధితుడిని రక్షించి 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు భాధితుడు తెలిపాడు. పోలీసుల సమయోచిత చర్యతో ఒక వ్యక్తి ప్రాణాలు నిలవగా వారి ధైర్యసాహసాలను స్థానికులు అభినందించారు.

## పశ్చిమనియోజకవర్గ వైద్యాభివృద్ధికి మంత్రి ని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**కాజీపేటలో 30 పడకల ఆసుపత్రి సహా పలు వైద్య ప్రాజెక్టులను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**

**నియోజకవర్గంలో వైద్య సదుపాయాల విస్తరణకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన ఎమ్మెల్యే**



హనుమకొండ, ఆగష్టు 04(వాయిస్ టుడే): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పలు అభివృద్ధి ప్రతిపాదనలను తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ దృష్టికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీసుకెళ్లారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్య సదుపాయాల విస్తరణ, ఆధునీకరణకు సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కాజీపేటలో నూతనంగా 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (+వీఎ) భవన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు అదనపు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా టీబీ ఆసుపత్రికి నూతన భవనం, కొత్త అంబులెన్స్, ఆధునిక ఎక్స్-రే యంత్రాన్ని మంజూరు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి దామోదర్ రాజనరసింహ సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, యశస్విని రెడ్డి కూడా ఉన్నారు.

# ఎన్‌హెచ్-163పై అసంపూర్తి సర్వీస్ రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**NHAI చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 04(వాయిస్ టుడే): యాదాద్రి--వరంగల్ మధ్య జాతీయ రహదారి-163పై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. మంగళవారం న్యూఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ హైదరాబాద్--భూపాలపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163)లోని యాదాద్రి--వరంగల్ నాలుగు లేన్ల విస్తరణ పనుల సమయంలో నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘన్‌పూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు నిర్మించినప్పటికీ వాటి మధ్య పలు ప్రాంతాల్లో అనుసంధాన లింకులు మిగిలిపోయాయని తెలిపారు. జనగాం సమీపంలోని 87/200 కి.మీ నుంచి నిడిగొండ వరకు, నిడిగొండ నుంచి రఘునాథపల్లి వరకు, రఘునాథపల్లి నుంచి చాగల్ వరకు, చాగల్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వరకు, స్టేషన్ ఘన్‌పూర్ నుంచి చిన్నపెండ్యాల వరకు, చిన్నపెండ్యాల నుంచి కరుణాపురం వరకు ఉన్న సర్వీస్ రోడ్లలో లింకులు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు.

ఈ కారణంగా స్థానిక వాహనాలు ప్రధాన జాతీయ రహదారిపైకి రావాల్సి వస్తోందని, దీంతో ట్రాఫిక్ రద్దీ పెరగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. నాలుగు లేన్ల విస్తరణ సమయంలోనే సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తయినందున, మిగిలిన లింకులను నిర్మించడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రజల భద్రత, స్థానిక రవాణా సౌలభ్యం, గ్రామాల మధ్య మెరుగైన అనుసంధానం కోసం అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎంపీ కడియం కావ్య తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**